


నేడు చంద్రయాన్-3 ప్రయోగం

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చంద్రుని చెంతకు చేరుకుని, చంద్రునిపైనా భారత జాతీయ జండాను నిలిపి ప్రపంచ దేశాలకు దీటుగా నిలవడం కోసం సర్వం సిద్ధం చేసింది. శుక్రవారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగంతో సరికొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టబోతుంది. తిరుపతిజిల్లా లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి శుక్రవారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు ఇస్రో ఎల్విఎం3-ఎం4 రాకెట్ ద్వారా చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ ప్రయోగానికి సంబందించిన కౌంట్ డౌన్ గురువారం మధ్యాహ్నం 1.05 గంటకు ప్రారంభించింది. 25 గంటల 30 నిమిషాల పాటు ఈ కౌంట్ డౌన్ కొనసాగిన అనంతరం ప్రయోగం జరుగుతుంది. ఇప్పటికే ప్రయోగ విజయం కోసం ఇస్రో చైర్మన్ సోమనాథ్ నేతత్వంలో శాస్త్రవేత్తలు శ్రమిస్తున్నారు. ప్రపంచ దేశాల అంతరిక్ష పరిశోధన సంస్థలు ఇస్రో వైపు చూస్తుంటే ఇస్రో మాత్రం చంద్రుని చెంతకు చేరడమే లక్షంగా పెట్టుకుని పనిచేస్తుంది. చంద్రయాన్ -1, చంద్రయాన్-2 ప్రయోగాల ద్వారా చంద్రుని పైన నీటి జాడలను ఇస్రో స్పష్టంగా గుర్తించింది. ఇదే స్ఫూర్తితో ఇంకా చంద్రునిపై దాగి ఉన్న రహస్యాలను ఛేదించడానికి సరికొత్త సాంకేతిక పరికరాలను అమర్చిన చంద్రయాన్-3 ని సిద్ధం చేసి ఇస్రో చంద్రుని పైకి పంపుతుంది. కౌంట్ డౌన్ సమయం కొనసాగుతున్న నేపథ్యంలో రాకెట్ ప్రయాణానికి కావలసిన ద్రవ ఇంధనాలను, గ్యాస్ ను రాకెట్ లో నింపే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. రాకెట్ ప్రయోగం జరిగిన తరువాత 16 నిమిషాలకు చంద్రయాన్-3 రాకెట్ చివరి భాగంలోని క్రయోజనిక్ నుండి విడిపోయి అంతరిక్షంలో ప్రయాణాన్ని కొనసాగిస్తుంది. ఇలాగే 41 రోజుల పాటు చంద్రయాన్-3 ప్రయాణిస్తూనే ఉంటుంది. అంటే ఆగస్టు 23వ తేదీ తరువాత చంద్రయాన్-3 చంద్రుని పైన ల్యాండ్ అవుతుంది.

చంద్రునికి వెనకే మన పరిశోధనలు...

భూమికి కనిపించే చంద్రుడు ఒక వైపు మాత్రమే. మనకు కనిపించని చంద్రుని వెనక వైపు చంద్రయాన్-3 పరిశోధనలు జరగబోతున్నాయి. ఇప్పటి వరకు ప్రపంచదేశాలలో ఎవ్వరూ చేయని సాహసం మన ఇస్రో చేయబోతుంది. ఒక భారతీయునిగా మనము ఈ ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటాం. ఇస్రో కు అల్ ది బెస్ట్ చెబుతాం.

చెంగాలమ్మ సేవలో ఇస్రో చైర్మన్ సోమనాథ్

తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేటలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని ఇస్రో చైర్మన్ సోమనాథ్ గురువారం ఉదయం దర్శించి పూజలు చేశారు. శ్రీహరికోట నుండి శుక్రవారం జరిగే చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావాలని కోరుకుంటూ సోమనాథ్ అమ్మణ్ణికి పూజలు చేశారు. ఆయనకు ఆలయం వద్ద ఈవో ఆళ్ళ శ్రీనివాసులు రెడ్డి స్వాగతం పలికారు. పూజల అనంతరం సోమనాథ్ ప్రెస్ తో మాట్లాడుతూ చంద్రయాన్ -3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం నిర్ణయించిన సమయం 2.35 గంటలకు జరుగుతుందని,రాకెట్ ద్వారా చంద్రయాన్ ఎల్విఎం 3 ప్రయోగం జరుగుతుందని, ప్రయోగం అనంతరం 40రోజులు చంద్రయాన్-3 ప్రయాణం చేస్తుందని, ఆగస్టు 23 తరువాత చంద్రయాన్ -3 చంద్రుని పైకి దిగుతుందని ఆయన తెలియజేసారు. దీనికి సంబంధించి కౌంట్ డౌన్ గురువారం మధ్యాహ్నం 1.05 గంటకు ప్రారంభం అయ్యిందని తెలిపారు. తరువాత ప్రయోగం పి ఎస్ ఎల్ వి రాకెట్ ను వాణిజ్య పరంగా ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. అలాగే వచ్చే నెల చివరిలో ఆదిత్య ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని దానికి సంబందించిన ఉపగ్రహ పరీక్షలు జరుగుతున్నాయని తెలియజేసారు. చంద్రయాన్-1 ప్రయోగం సూపర్ హిట్ అయ్యిందని, దాని ద్వారా చంద్రునిపై నీటి జాడలను గుర్తించడం జరిగిందని, అలాగే చంద్రయాన్ 2 మంచి ఫలితాలు ఇచ్చిందని నీరు ఉన్నట్లు రుజువు చేసిందని, అంతకన్నా మరింత ఫలితాలను చంద్రయాన్-3 ఇస్తుందని సోమనాథ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు ముప్పాళ్ల చంద్ర శేఖర్ రెడ్డి, ఎం ఎం పద్మజ, షార్ గ్రూప్ మేనేజర్ గోపికష్ణ తదితరులు పాల్గొన్నారు.

కౌంట్‌డౌన్ ప్రారంభించిన ఇస్రో
చెంగలమ్మ, శ్రీవారి ఆలయాల్లో పూజలు




తిరుమలలో ఇస్రో బృందం

వెంకన్న పాదాల చెంత చంద్రయాన్-3 నమూనా

తిరుమల : తిరుమల శ్రీవారిని ఇస్రో శాస్త్రవేత్తల బందం దర్శించుకుంది. గురువారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో ఇస్రో శాస్త్రవేత్తల బందం స్వామి వారి సేవలో పాల్గొన్నారు.ఇస్రో శాస్త్రవేత్తలు చంద్రయాన్ 3 సూక్ష్మ నమూనాతో తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. రేపు మధ్యాహ్నం 2.35 గంటలకు శ్రీహరి కోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష కేంద్రం(షార్) నుంచి నింగిలోకి దూసుకెళ్లనుంది.ఇస్రో చీఫ్ ఎస్. సోమనాథ్ శ్రీవారి ఆశీస్సులు తీసుకున్నారు.

అనుచరులైతే చాలు.. ఆలోచించకుండా..!

అక్రమ కనెక్షన్లతో.. 'స్మార్ట్' దోపిడీ..!





తిరుపతి కార్పొరేషన్ ఖజానాకు భారీగా చిల్లు
పెద్దపెద్ద అపార్టుమెంట్లకూ యుడిఎస్ లేదట...

'పేదవారు పన్నులు కట్టకపోయినా... యుడిఎస్, నీటి కనెక్షన్ తీసుకోవాలన్నా రాద్ధాంతం చేసే తిరుపతి కార్పొరేషన్ అధికారులు... 'పెద్దల' విషయంలో మాత్రం చూసీచూడనట్లుగా వదిలేస్తారు.. నగరంలో దాదాపు 15వేలు యుడిఎస్ అక్రమ కనెక్షన్లు, 10వేలు తాగునీటి అక్రమ కనెక్షన్లు ఉన్నట్లు అధికార పార్టీ కార్పొరేటర్లే స్వయంగా 'స్పందన'కు ఫిర్యాదు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి సంబంధించిన అనుచరగణానికి అక్రమంగా కనెక్షన్లు ఇచ్చేస్తుండటం షరా మామూలయ్యింది.. ఈ 25వేల అక్రమ కనెక్షన్లను ఎవరు ఇచ్చారన్నది తేల్చాల్సి ఉంది. పేదల ఇంటింటికి వెళ్లి పన్నులకు సంబంధించి 'దండోరా' వేసి హడావిడి చేసే కార్పొరేషన్ అధికారులు అక్రమ కనెక్షన్లు ఉన్న ఇంటి వద్ద అదే దండోరా వేసి ఏ ఇంటికి అక్రమ కనెక్షన్ ఉంది, ఇచ్చిన బాధ్యులు ఎవరన్నది ప్రచారం చేస్తారో లేదో మరి. సంబంధిత విభాగాల్లో 'స్మార్ట్' దోపిడీకి తెరలేపిన ఉన్నతాధికారులు ఎవరన్నది తెలుస్తారో లేదో వేచి చూడాల్సిందే.

ప్రజాశక్తి-తిరుపతి టౌన్

నగరంలో యుడిఎస్‌కు సంబంధించి అక్రమ కనెక్షన్లు ఎక్కువగా ఉన్నాయని అధికార పార్టీకి చెందిన కార్పొరేటర్ నరసింహాచారి తాజాగా 'స్పందన' కార్యక్రమంలోనే ఫిర్యాదు చేశారు. దాదాపు 15వేల అక్రమ కనెక్షన్లు ఉన్నాయని గుర్తించి, రెగ్యులర్ చేసి వారి నుంచి డిపాజిట్ తీసుకునేలా చూడాలని కోరారు. ఈ అక్రమ కనెక్షన్లలో మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది హస్తం తప్పకుండా ఉంటుందని ఆరోపించారు. దాదాపు 20 లక్షల పైనే మున్సిపల్ కార్పొరేషన్ ఖజానాకు గండి పడిందని ఆరోపించారు. నగరంలో ఉన్న అపార్టుమెంట్లు తనిఖీ చేసి అక్రమ కనెక్షన్ ఉంటే రెగ్యులర్ చేసి, కార్పొరేషన్ ఆదాయం పెంచాలని కోరారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లు వేసిన చోట కూడా ఇంజినీరింగ్ శాఖలో కొందరు అక్రమ కనెక్షన్లు ఇచ్చారని, వాటిపైనా దృష్టి సారించి తేల్చాల్సి ఉంది. అలాగే తిరుపతి వాసుల దాహార్తి తీరుస్తున్న తెలుగుగంగ కనెక్షన్లకూ దాదాపు పదివేల అక్రమ కనెక్షన్లు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక ఇంటికి కనెక్షన్ ఇవ్వాలంటే ఒక అంతస్తు ఉంటే దాదాపు పదివేల డిపాజిట్ చెల్లించాలి. బియ్యం కార్డు ఉన్న వారికి తక్కువకు ఇస్తారు. మూడు అంతస్తుల బిల్డింగ్‌కు తప్పనిసరిగా మీటర్ పెట్టుకోవాల్సి ఉంది. ఇంజినీరింగ్ శాఖలో కొందరు అక్రమ కనెక్షన్లు ఇచ్చి జేబులు నింపుకుంటూ కార్పొరేషన్ ఖజానాకు గండి కొట్టారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తిరుపతి స్మార్ట్‌సిటీలో దాదాపు 200 పైగా అపార్టుమెంట్లు ఉన్నాయి. వీటిలో కొన్నింటికి యుడిఎస్ కనెక్షన్లు తీసుకోకపోవడం గమనార్హం. ఒక్కో అపార్టుమెంట్‌లో దాదాపు 20-100 ఫ్లాట్లు ఉంటాయి. వీటికి సంబంధించిన బాత్‌రూమ్, మురుగునీరు మున్సిపల్ కార్పొరేషన్ కాల్వల్లోకి వదిలేస్తున్నారు. నగరంలో చిన్నపాటి వర్షం కురిస్తే చాలు రోడ్లు జలమయం అవుతున్నాయి. ముఖ్యంగా కార్పొరేషన్‌లో విలీనమైన తిమ్మినాయుడుపాళెం, ఎంఆర్‌పల్లి, రాజీవ్‌నగర్‌తో పాటు నగరంలో మరికొన్ని డివిజన్లలో ఉన్న అపార్టుమెంట్లలో యుడిఎస్ కనెక్షన్లు లేవు. కాల్వల్లోకి యుడిఎస్‌ను వదిలేస్తున్నా ఇంజినీరింగ్ అధికారులు ఎందుకు వదిలేశారో వారికే తెలియాలి. అసలు ఒక అంతస్తు ఇల్లు నిర్మించుకోవాలన్నా యుడిఎస్ కనెక్షన్ తీసుకుంటేనే అనుమతి ఇస్తారు. అపార్టుమెంట్‌కు యుడిఎస్ కనెక్షన్ తీసుకోవాలంటే ఐదు నుంచి పది లక్షల వరకు డిపాజిట్ చెల్లించాలి. అలాంటిది అంతస్తులకు అంతస్తులు, అపార్టుమెంట్లకు అపార్టుమెంట్లు నిర్మించినా యుడిఎస్ కనెక్షన్ లేదంటే 'స్మార్ట్'దోపిడీ ఈ స్థాయిలో జరిగిందో తేల్చాల్సిందే.



టీటీడీకి రూ.2.5 లక్షల విలువైన నానో ఫెర్టిలైజర్స్ విరాళం

తిరుమల : హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఫెర్టిలైజర్స్ తయారీ సంస్థ కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌వారు తమ నూతన ఉత్పత్తులైన నానో ఫెర్టిలైజర్స్ శ్రీవారికి విరాళంగా అందించారు. తిరుమల పాపావినాశనం రోడ్డులో గల టీటీడీ గార్డెన్ కార్యాలయం వద్ద గురువారం ఉదయం కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జి.వి.సుబ్బా రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంకర్ సుబ్రమణ్యం రూ.2.5 లక్షలు విలువైన నానో డిఏపి, ఆక్యూమిస్ట్ కాల్షియమ్, గార్డిన వంటి నానో ఫెర్టిలైజర్స్ టీటీడీ గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్లు సత్యనారాయణ, మాదబ్ అధికారి, హరీష్ మాత, మార్కెటింగ్ అఫీసర్ మురళి పాల్గొన్నారు.

తిరుపతిలో వరల్డ్‌క్లాస్ బస్టాండు నిర్మాణం

రూ.2,900 కోట్లతో జాతీయ రహదారులకు శంకుస్థాపన
శ్రీవారిని, అమ్మవారిని దర్శించుకున్న కేంద్రమంత్రి గడ్కరీ

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తిరుపతిని వరల్డ్‌క్లాస్ బస్టాండ్‌గా తీర్చిదిద్దుతామని జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ అన్నారు. అధ్యాత్మిక కేంద్రంగా ఎదుగుతున్న తిరుపతి సెంట్రల్ బస్టాండుకు రాబోవు రోజుల్లో రోజుకు 4వేల బస్సులు, 2 లక్షల మంది యాత్రికులు రాకపోకలు సాగిస్తారని, దీన్ని దృష్టిలో ఉంచుకుని 30 ఎకరాల స్థలంలో 500 కోట్ల రూపాయలతో వరల్డ్‌క్లాస్ ఇంటర్ మోడల్ స్టేషన్ నిర్మాణానికి చర్యలు చేపట్టామని చెప్పారు. జులైలోనే టెండర్ల పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల తిరుపతి జిల్లా పర్యటనలో బాగంగా తిరుపతి జిల్లాలో 2,900 కోట్ల రూపాయలతో నిర్మించనున్న జాతీయ రహదారులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. తిరుపతి తారకరామ స్టేడియం (ఎస్‌వియు మైదానం)లో జరిగిన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తిరుపతి ఎంపి డాక్టరు మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ తిరుపతికి అనుసంధానంగా 698 కిలోమీటర్ల రోడ్డులను వేసేందుకు 17వేల కోట్ల రూపాయలు కేంద్ర మంత్రి ఇప్పటికే విడుదల చేశారన్నారు. 500 కోట్ల రూపాయలతో నేషనల్ హైవే అథార్టీ ద్వారా తిరుపతి అంతర్జాతీయ బస్టాండు నిర్మాణానికి సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. కపిలతీర్థం -అంజిమేడు, తడ-శ్రీకాళహస్తిలను కలుపుతూ నేషనల్ హైవే, ఊతుకోట, సత్యవేడు, గూడురు వయా రాపూరు మీదగా నేషనల్ హైవే కనెక్టవిటి ఇవ్వాలని, తిరుపతి-చెన్నయ్ మార్గాన్ని 6లేన్ల రోడ్డుగా విస్తరింపజేయాలని ఎంపి కేంద్ర మంత్రిని సభాముఖంగా కోరారు. రాష్ట్ర రహదారుల, రవాణాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పిఎస్.ప్రద్యుమ్న మాట్లాడుతూ కృష్ణపట్టణం పోర్టు నుంచి 2,3,4 ఫేజ్‌లో 2900 కోట్ల రూపాయలతో 89 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కేంద్ర మంత్రి శంకుస్తాపన చేయడం అభినందనీయమన్నారు. లక్షా 30వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో రోడ్ల నిర్మాణాలు చేసేందుకు కేంద్ర మంత్రి ఇప్పటికే అంగీకరించారన్నారు. అందుకు గత ఆర్థిక సంవత్సరంలో 40వేల కోట్ల రూపాయలను మంజూరు చేశారని తెలిపారు. గత ఏడాది 600 కోట్ల రూపాయలతో 440 కిలోమీటర్ల రోడ్డులను నిర్మించామని, ఈ ఏడాది 850 కిలోమీటర్ల మేర రోడ్లను పూర్తి చేసేందుకు ప్రణాళికలు వేసుకుని ముందుకెళుతున్నామని వెల్లడించారు. కడప-నెల్లూరు మధ్య 27వేల కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 2 లక్షల కోట్ల రూపాయలతో రోడ్ల విస్తరణ, రోడ్ల అభివృద్ధి చేసేందుకు నిర్ణయించామన్నారు. తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాలను అనుసంధానం చేస్తూ జాతీయ రహదారులు నిర్మాణం వేగవంతంగా జరుగుతోందన్నారు. ఈ పనులన్నింటిని 2024-25లోపు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వికె.సింగ్, వెంకటగిరి ఎంఎల్ఏ వరప్రసాద్, ఎంఎల్‌సి కల్యాణ చక్రవర్తి, జిల్ల కలెక్టరు వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, ఆర్‌డివో కనకనరసారెడ్డి, ఇతర అధికారులు, పాల్గొన్నారు.



శ్రీవారి, అమ్మవారి సేవలో నితిన్ గడ్కరీ

భారతదేశం సుసంపన్న, శక్తివంతమైన దేశంగా అవతరించాలని శ్రీ వెంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు నితిన్ గడ్కరీ తెలిపారు. గురువారం తెల్లవారుజామున కుటుంబ సమేతంగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని, తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. టిటిడి చైర్మన్ శ్రీవారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్; ఒఎస్‌డి రామకృష్ణ పాల్గొన్నారు. తిరుచానూరులో టిటిడి చైర్మన్‌తో పాటు ఎంపి డాక్టర్ గురుమూర్తి, జెఇఒ వీరబ్రహ్మం తదితరులు స్వాగతం పలికారు.

పేదలకు ఉచితంగా 'గుండెమార్పిడి' అభినందనీయం

టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హదయాలయ ఆసుపత్రిలో అంతర్జాతీయస్థాయి ప్రమాణాలు ఉన్నాయని, ఇక్కడ నిరుపేద చిన్నారులకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్ర మంత్రివర్యులు నితిన్ గడ్కరీ చెప్పారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హదయాలయ ఆసుపత్రిని మంత్రివర్యులు గురువారం సందర్శించారు. మీడియాతో మాట్లాడుతూ గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్ లాంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇవి ఎంతో ఖర్చుతో కూడుకున్నవని అన్నారు. ఈ ఆసుపత్రిలో ఇప్పటివరకు దాదాపు 1600 గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దీన్ని భగవంతుని సేవగా అభివర్ణించారు. ఇంతటి బహత్తర కార్యక్రమాన్ని చేస్తున్న టీటీడీ యాజమాన్యానికి, ఆసుపత్రి డాక్టర్లకు అభినందనలు తెలియజేశారు. దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన డాక్టర్ల కొరత ఉందని, మరింత మందికి శిక్షణ అవసరమని చెప్పారు.ముందుగా ఆసుపత్రిలోని ఐసియు, ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను కేంద్రమంత్రివర్యులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఇంటర్ విద్యార్థుల నిరసన

పాఠ్యపుస్తకాల్లేకుండా చదువెలా..: ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ఇవ్వకుండా పేద విద్యార్థులు ఏ విధంగా చదువులు కొనసాగాలని ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు రవి మండిపడ్డారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ముందు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు విధానం వల్ల లక్షల మంది పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులుకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, ఇంగ్లీష్ మీడియం /తెలుగు మీడియం సైన్స్,ఆర్ట్స్ సబ్జక్ట్స్ లకు అధ్యాపకుల కొరత వల్ల అనేక మంది విద్యార్థులు పరీక్షలులో తప్పుతున్నారని, అన్ని సౌకర్యాలు కల్పించి వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలనీ డిమాండ్ చేశారు. కాలేజీ గ్రౌండ్‌లోకి పశువులు, తాగుబోతులు వస్తున్నారని, ప్రహరీ నిర్మించి పోలీసు పెట్రోలింగ్ పెంచాలని కోరారు. తాగునీటి సమస్య పరిష్కరించాలని తహశీల్దార్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కళాశాల కమిటీ నాయకులు రాజవేఖర్, బిక్షు, బాలాజీ, సాయికృష్ణ పాల్గొన్నారు.



రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే భూమన

తిరుపతి టౌన్ : తిరుపతి 18వ డివిజన్ శాంతినగర్లో సిసి రోడ్డును గురువారం తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణలు పూజలు నిర్వహించి ప్రారంభించారు. మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ తిరుపతి నగరంలో నూతన రహదారులు నిర్మించడం, పాడైపోయిన రహదారులను మరమ్మత్తులు చేయించే కార్యక్రమం వేగంగా చేపడుతున్నట్లు వివరించారు. 20 లక్షల వ్యయంతో 18వ డివిజన్ శాంతినగర్లో సిమెంట్ రోడ్డుతో బాటు కాలువలు నిర్మించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సులోచనాశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శ్రీ కోదండ రామాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం

తిరుపతి సిటి : శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో గురువారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా శ్రీ సీతారామ సమేత లక్ష్మణస్వామివారి ఉత్సవమూర్తులను విమాన ప్రదక్షిణగా యాగశాలకు వేంచేపు చేశారు. అక్కడ స్నపనతిరుమంజనం వేడుకగా జరిగింది. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు, కొబ్బరినీళ్లతో స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. అనంతరం శాత్తుమొర, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం శ్రీ సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ పెద్దజీయర్ స్వామి, డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో పార్థసారథి పాల్గొన్నారు.

శ్రీనివాస సేతుపై గెడ్డెర్ల అమరిక పూర్తి

ప్రజాశక్తి-తిరుపతిటౌన్

తిరుపతి శ్రీనివాస సేతు ప్రాజెక్టులో రైల్వే వంతెనపై నిర్మాణ పనుల్లో భాగంగ గురువారం మిగిలిన రెండు ఐరన్ గెడ్డెర్లను అమర్చడం జరిగిందని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన శ్రీనివాస సేతు పిల్లర్లపై గెడ్డర్లు అమర్చే పనులను గురువారం కమిషనర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత ఐఎఎస్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ, టిటిడి సంయుక్తంగా నిర్మిస్తున్న శ్రీనివాస సేతు నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రైల్వే ఓవర్ బ్రిడ్జి పైన గురువారం రెండు గెడ్డెర్లను అమర్చడంతో మొత్తం ఆరు గెడ్డెర్లను అమర్చే ప్రకియ పూర్తి అయ్యిందన్నారు. గెడ్డెర్లపై డెక్ స్లాబ్ వేసిన అనంతరం దానిపై రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. శ్రీనివాససేతు పూర్తి నిర్మాణం మరో నెల రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్ ప్రతినిధి స్వామి, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ ఉన్నారు.



గెడ్డర్లను పరిశీలిస్తున్న కమిషనర్

మహిళలకు క్రీడల్లో నైపుణ్యం అవసరం : సిఎండి

తిరుపతి సిటి : ఏపీ ఎస్పీడీసీఎల్ మహిళా ఉద్యోగులు వివిధ క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష్ రావు సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయ ఆవరణలో గురువారం ఏపీఎస్పీడీసీఎల్ మహిళా క్రీడా ప్రాంగణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎండి సంతోష రావు మాట్లాడుతూ మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం టేబుల్ టెన్నిస్, చెస్ క్యారమ్స్ తదితర క్రీడల్లో పాల్గొనేందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించినట్లు పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు వి ఎన్ బాబు, ఎన్ వి ఎస్ సుబ్బరాజు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, వై లక్ష్మి నరసయ్య, కె ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, జాయింట్ సెక్రటరీ ఏ రాధా జయశ్రీ పాల్గొన్నారు.



రేపు విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ

తిరుపతి టౌన్ : ఈ నెల 15 న శనివారం విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలకు పంపిణీ తిరుపతి యూత్ హాస్టల్ నందు ఉ.9:00 నుండి సా. 4:00 వరకు నిర్వహించనున్నట్లు సహాయసంచాలకులు శ్రీనివాసులు ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణములను ఉచితంగా పంపిణీ ఎఎల్ఐఎంసివోఒహైదరాబాదు వారి సౌజన్యంతో పొందడానికి నియోజక వర్గాల స్థాయిలో జరిగిన క్యాంపులో ఇచ్చిన రశీదు, సదరమ్ సర్టిఫికేటు, ఆధార్ కార్డు , రేషన్ కార్డు, ఫోటోతో (రెండు సెట్లు) తీసుకొని వచ్చి అందించి మంజూరైన ఉపకరణమును తీసుకోవాలని కోరారు.

'అమ్మ ఒడి' సాయం అందేనా..!

● గరిష్టంగా ఇప్పటివరకు 20 శాతంలోపే చెల్లింపులు ● ఈవారం..వచ్చేవారం అంటూ వాలంటీర్ల సమాధానాలు

● నిత్యం బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తల్లుల ప్రదక్షిణలు



ప్రజాశక్తి-గూడూరు టౌన్: జగనన్న బటన్ నొక్కి ఇప్పటికే రెండు వారాలు పైన గడిచిపోతోంది. ఆరోజున బటన్ నొక్కగానే ఎల్ఈడీ స్క్రీన్లపై లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతున్నట్లు కలరింగ్ ఇచ్చారు. ఇంకేముంది బ్యాంకులకు వెళ్లి నగదు డ్రా చేసుకోవచ్చని అంతా భావించారు. అయితే ఇది సీఎం జగన్ బటన్ నొక్కిన రోజు నుంచి నిత్యం పిల్లల తల్లులు బ్యాంకులకు వెళ్లి తమ ఖాతాల్లో నగదు జమ అయ్యిందో లేదో పరిశీలించుకొంటున్నారు. మొబైల్ బ్యాంకింగ్ సదుపాయం ఉన్నవాళ్లు అయితే నిత్యం నాలుగైదు సార్లు బ్యాంక్ యాప్ ఓపెన్ చేసి అమ్మఒడి నగదు జమ అయిందా అని సరిచూసుకొంటున్నారు. నగదు జమ జాడ లేకపోవడంతో నిత్యం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయడం ప్రారంభించారు. గత నెల 28వ తేదీన సీఎం జగన్ అమ్మఒడి నాలుగో విడత కార్యక్రమాన్ని ఎంతో ఆర్భాటంగా బటన్ నొక్కి ప్రారంభించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని ఘనంగా చెప్పారు. దాంతో అంతా నిజమేనని భావించారు. బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకొని పిల్లల స్కూల్ ఫీజులు, యూనిఫామ్‌లు, పుస్తకాలకు వినియోగించుకోవచ్చని ఆశించారు. అయితే ఇప్పటివరకు పట్టుమని పది శాతం మంది పిల్లల తల్లుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ కాలేదు. గత వారంలోనే డబ్బులు పడుతాయని వాలంటీర్లు తమ క్లస్టర్ల పరిధిలోని లబ్ధిదారులకు వాట్సప్ సందేశాలు పంపారు. అది జరగలేదు. దీంతో మళ్లీ ఈ వారం పడుతాయని సందేశాలు పంపిస్తున్నారు. నిత్యం సచివాలయం గేటు తెరవగానే తమకు అమ్మ ఒడి పడలేదని కనీసం 20 మంది వరకు తల్లులు వస్తున్నారని అడ్మిన్ , సెక్రెటరీలు చెబుతున్నారు. వారికి ఏమి సమాధానం చెప్పాలో తమకు అర్థం కావడం లేదంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల జీతాలకే దిక్కులేని పరిస్థితి కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలో అమ్మఒడి లబ్ధిదారులకు నగదు ఏ తేదీకి జమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొంది. గూడూరు నియోజకవర్గంలో ఈ సంవత్సరం 25,329 మంది తల్లుల ఖాతాల్లోకి 37,99,35,000 కోట్లు నగదు జమ కావాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కనీసం 5 వేల మందికి కూడా పడలేదని సచివాలయాలు, విద్యాశాఖ వర్గాలతో తెలిసింది. దీంతో పిల్లల చదువులకు తల్లులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పదేళ్ల పిల్లలతో 'ఓట్లు వేయించిన ఘనత సుగుణమ్మది'



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ మరణానంతరం సుగుణమ్మ సానుభూతి ఓట్లతో గెలిచారని అందరూ అనుకుంటున్నారని.. వాస్తవానికి 10 సంవత్సరాల పిల్లలతో ఓట్లు వేయించి గెలుపొందారని.. ఈ ఘనత ఆమెకే సాధ్యమని తిరుపతి నగరపాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు రుద్రరాజు శ్రీదేవి విమర్శించారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ ఆనాడు జరిగిన ఎన్నికలకు చిన్నపిల్లలతోనే కాకుండా బయటి రాష్ట్రాల నుండి దొంగ ఓటర్లను తిరుపతికి రప్పించి ఓట్లు వేయించారన్నారు. ఎన్నడూ లేని విధంగా తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రాన్ని అభివద్ధి బాటలో నడిపించడానికి స్థానిక శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తుంటే జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సుగుణమ్మ నోటికొచ్చినట్టు మాట్లాడటం సబబు కాదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దూది కుమారి, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ గీత, గల్లా కవిత పాల్గొన్నారు.

నేడు అలిపిరిలో టీడీపీ బస్సు యాత్ర ప్రారంభం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా రాష్ట్రంలోని నియోజకవర్గాలను ఐదు జోన్లుగా విభజించి టిడిపి బస్సు చైతన్య యాత్రను చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని.. అందులో భాగంగా తిరుపతి అసెంబ్లీ టిడిపి ఇన్‌ఛార్జి మన్నూరు సుగుణమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం అలిపిరి నుండి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు యాత్ర అలిపిరి కూడలి నుండి ప్రారంభమై సీన్స్ రామచంద్ర పుష్కరిణి ప్రాంతాల మీదుగా మధ్యాహ్నం కపిలతీర్థం పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుంటుందన్నారు. అనంతరం అక్కడినుండి జీవకోన మీదుగా జీవ లింగేశ్వర స్వామి ఆలయం వద్దకు చేరుకుని సాయంత్రం 6 గంటలకు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. 15న శ్రీకాళహస్తి, 16న సత్యవేడు, 17న సూళ్లూరుపేట, 18న చివరగా గూడూరులో బస్సు యాత్ర ముగుస్తుందన్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారిని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అణిచివేత ధోరణితో వ్యవహరించి ఎంతో మందిని అంతమొందించిందని ఆరోపించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపూరు భాస్కర్ యాదవ్, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పూకా విజయ్ కుమార్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, సూరా సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, కృష్ణయాదవ్, వేణుగోపాల నాయుడు పాల్గొన్నారు.

భారతీయ కళలను కాపాడుకోవాలి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): భారతీయ సాంప్రదాయ కళలను కాపాడుకోవాలని ఉద్దేశంతో శ్రీ సాయి నిత్యంజలి ఫైన్ ఆర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16, 17, 18వ తేదీలలో తిరుమలలోని ఆస్థాన మండపం వేదికగా ఏడుకొండల స్వామికి ఏడుకొండల నృత్యోత్సవాలను నిర్వహించనున్నట్లు ఈ ఫెస్టివల్ డైరెక్టర్ పల్లెంశెట్టి సురేష్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన కూచిపూడి నాట్య గురువు మునుకుంట్ల సాంబశివ కరోనా కారణంగా మరణించారని, ఆయన జ్ఞాపకార్థం ఏడుకొండలపై ఏడు సంవత్సరాలు ఏడో నెలలో ఏడు అవార్డులతో ఉత్తమ కళాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఏడుకొండల నత్యోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ నృత్యోత్సవాలకు దేశవ్యాప్తంగా 1600 మంది కళాకారులు హాజరై కూచిపూడి, భరతనాట్యం, కథకళి, ఖతక్ వంటి కళా ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. ఉదయం 10 గంటల నుంచి రాత్రి గంటల వరకు ఈ నత్య ప్రదర్శనలు జరుగుతాయన్నారు. కళాభిమానులందరూ ఈ నత్యోత్సవాలకు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారిణి మౌనిక పాల్గొన్నారు.

సామూహిక ఆత్మహత్యకు అనుమతివ్వండి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఎంతో కష్టపడి రాష్ట్రాలు దాటి, ఎల్లలు దాటి కష్టపడి పెట్టిన ధనంతో సొంత ఇంటిని నిర్మించుకుని 11 సంవత్సరాలుగా ఇంటి పన్నును చెల్లిస్తుంటే తిరుపతి నగరపాలక సంస్థ అధికారులు తాను సమర్పించిన రికార్డులు నకిలీవని తన పేరుపై ఉన్న ఇంటి పన్ను పేరును మార్చేశారని, న్యాయం కోసం కాళ్లు అరిగేలా నగరపాలక సంస్థ స్పందన కార్యక్రమాలకు తిరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేదని తిరుపతి తాతయ్యగుంటకు చెందిన బాధితుడు కెనడా సిటిజెన్ రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు తమ కుటుంబంలో ఉన్న మనస్పర్థలను ఆసరాగా చేసుకుని జర్నలిస్ట్ ముసుగులో ప్రవేశించిన బొల్లినేని గిరిధర్ అనే వ్యక్తి మాటలు వింటూ తనపై ఉన్న పన్నును మార్చేశారని ఆరోపించారు. తనపైనే ఆనాడు ఇంటి పన్ను ఉందని చెప్పిన నగరపాలక సంస్థ ఉప కమిషనర్ చంద్రమౌళి రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కేఎల్ వర్మ ఇప్పుడు సమర్పించిన గిఫ్ట్ డీడ్ పత్రాలు నకిలీవని చెబుతున్నారని, నకిలీవిగా అధికారులు గుర్తించి ఉంటే తనపై చీటింగ్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోలేదని అన్నారు. నకిలీవి అయితే ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపించి నిర్ధారించుకోవాల్సిన అవసరం నగరపాలక సంస్థ అధికారులపై ఉందన్నారు. తాను నగరపాలక సంస్థ కమిషనర్ ను కలిసి సమస్యను విన్నవించుకోవాలని ప్రయత్నిస్తుంటే ప్రతిసారి ఉప కమిషనర్ చంద్రమౌళి రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్ కేఎల్ వర్మ కమిషనర్ వద్దకు పోనివ్వకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. న్యాయం జరగకపోతే తమ కుటుంబానికి సామూహిక ఆత్మహత్యకు అనుమతి ఇవ్వాలన్నారు. తన తండ్రి మనోహర్‌పై హత్యాయత్నం కేసు నమోదు కాబడి ఉన్న గిరిధర్ రెండు వారాలకు ముందు తనను గుర్తుతెలియని కారుతో ఢీకొన్నాడన్నారు. పైగా సమస్య పరిష్కారం కోసం నగరపాలక సంస్థ కార్యాలయానికి వెళితే అక్కడ తనను అడ్డగించి చంపుతానని బెదిరిస్తున్నాడని రాజశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా నగరపాలక సంస్థ కమిషనర్, రాష్ట్ర మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాజశేఖర్ తండ్రి మనోహర్ పాల్గొన్నారు.

డిపోకి మంచిపేరు తీసుకురావాలి



ప్రజాశక్తి - వెంకటగిరి: ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల మన్ననలు పొంది డిపో కి, ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని డిపో మేనేజర్ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం వెంకటగిరి డిపోలో ఆదర్శ ఉద్యోగులు ఇంతియాజ్ , రవి డ్రైవర్‌లను ఇంధనం పొదుపు చేసినందుకు, అత్యధికంగా ఎక్స్ ప్రెస్ సర్వీసులలో ఎక్కువ ఆదాయం తీసుకొచ్చినందుకు నేతాజీ, సుబ్బారెడ్డిలను ఆదర్శ ఉద్యోగులుగా గుర్తించి నగదు ప్రోత్సాహక బహుమతులతో సన్మానించారు. శివాజీ, ప్రభాకర్, నారాయణ, రాజ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దువ్వూరు శ్రీనివాసులురెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి-కోట : కోట మండలం ఉత్తమ నెల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి పుట్టినరోజు వేడుకలు ఉత్తమనెల్లూరు గ్రామంలోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. గురువారం ఆయన అభిమానులు సత్కరించారు. కార్యక్రమంలో మీజురు చంద్రప్రకాష్, మీజూరు మధుబాబు, తిన్నెలపూడి శివశంకర్, వెంకటేశ్వర్లు, చానుబాషా, ఏడుకొండలు, ప్రకాష్, ఆదర్శ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 29 మంది ఎంపిక



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జవహర్ నాలెడ్జ్ సెంటర్, కాల్‌మాన్ సర్వీసెస్ సంస్థ-చెన్నై సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కళాశాలలో జరిగిన జాబ్‌మేళాకు 82 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 29 మంది అభ్యర్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, డా.జి.కోటేశ్వరయ్య, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా సి.నరసింహారెడ్డి, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ టి.నరసింహులు, జేకేసీ కో ఆర్డినేటర్ సీహెచ్ రాము, ఆంగ్ల విభాగాధిపతి డా॥ఎం.ఉషా రాణి, జేకేసీ కిషోర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పచ్చని పల్లెల్లో కార్చిచ్చు పెట్టొద్దు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: రాజకీయ అక్కసుతో పచ్చని పల్లెల్లో కార్చిచ్చు పెట్టొద్దని టీడీపీ నేత రాంబాబు అధికారపార్టీ నేతలకు సూచించారు. కక్ష సాధింపుల కోసం దిగజారుడు రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. టీడీపీ నేత రాంబాబు గురువారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నియోజకవర్గంలో టీడీపీ నేతలపై దాడులు ఎక్కువై పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తిలో నీతి రాజకీయాలకు నిఘంటవులా ఉన్న నాపైనే స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి నాలుగు అక్రమ కేసులు పెట్టడం ఇందుకు నిదర్శనమని గుర్తు చేశారు. శ్రీకాళహస్తిలో మన్నవరంకు నేర చరిత్ర లేదన్నారు. ఆ గ్రామ నివాసి అయిన మా కుటుంబానికి ఆ నేపథ్యం లేదన్నారు. అయితే తమపై రాజకీయ కుట్రతో అట్రాసిటీ, హత్యాయత్నం, అధికారుల అటకాయింపు, లిక్కర్ కేసులు పెట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నాలుగు చార్జి సీటుల్లో మా ప్రమేయం లేకున్నా నా పేరు, అల్లుడు పేరు అదర్స్ పేరిట చేర్చి అక్రమ కేసులు పెట్టారంటూ వాపోయారు. బొజ్జల పాలనలో ప్రజాస్వామ్య బద్దంగా పాలన సాగేదనీ, కానీ వైసీపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వ వ్యవస్థలను చేతుల్లో పెట్టుకుని దుర్వినియోగం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు



ప్రజాశక్తి-ఓజిలి: ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని తహశీల్దారు శివరామసుబ్బయ్య పేర్కొన్నారు. మండలంలోని కొండవల్లిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 1-1లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి కలిగి ఉందని ..ఈ భూమిని కొంతమంది 20 ఎకరాలు ఆక్రమించుకొని సాగు చేస్తున్నారు. గ్రామంలో భూములు లేని స్థానికుల మధ్య వివాదాలు చోటుచేసుకునే ఆస్కారం ఉందని కొండవల్లిపాడు గ్రామ సర్పంచి కొండూరు ప్రభాకర్‌రాజు తహశీల్దారుకు ఫిర్యాదు చేయడంతో తహశీల్దారు ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూముల ప్రాంతాన్ని గురువారం సందర్శించారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని సాగు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

ఎన్నికల కోసమే బీజేపీ నాటకాలు



ప్రజాశక్తి-గూడూరు టౌన్: కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలనుకుంటున్న యూనిఫామ్ సివిల్ కోడ్‌ను ముక్త కంఠంతో వ్యతిరేకిద్దామని అఖిల పక్ష నాయకులు స్పష్టం చేశారు. గురువారం గూడూరులోని షాదీమంజిల్‌లో యూనిఫామ్ సివిల్ కోడ్ (ఉమ్మడి పౌర స్మృతి) పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ఎన్నికల ముందు ఏదో ఒక అంశాన్ని ప్రజలపై రుద్ది పరోక్షంగా ఒక మతం ఓట్లు రాబట్టుకునేందుకు ప్రయత్నిస్తుందన్నారు. ఐదు రాష్ట్రాలలో ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తుండటంతో యూసీసీని తెరపైకి తెచ్చిందన్నారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో చేయమని చెప్పిన చాలా ప్రధాన విషయాలు ఉండగా.. కేవలం ఈ యూనిఫామ్ సివిల్ కోడ్ ను మాత్రమే, అది కూడా 2024 ఎన్నికల ముందు ఇంత హడావిడిగా అమలు చేసే ప్రయత్నం వెనుక దాగి ఉన్న మతరాజకీయం ఏమిటని ప్రశ్నించారు. యూసీసీ అమలుతో కేవలం ముస్లింలే కాకుండా సమాజంలోని అన్ని మతాల ప్రజలు ఇబ్బందులు పడుతారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా యూసీసీ రద్దు చేయాలని నినదించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా, సీపీఎం నాయకులు జోగి శివకుమార్, టీడీపీ నాయకులు బిల్లు చెంచురామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, ఇజ్రాయెల్ కుమార్, పల్లి కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిమళ వెంకటేశ్వర్లు, ఎం. శ్రీనివాసాచారి, ఏఐటీయూసీ నాయకులు ఎంబేటి చంద్రయ్య, ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్. జమాలుల్లా, సీపీఎం నాయకులు ఎస్. ముత్యాలయ్య, సురేష్, ముతవల్లీల కమిటీ సభ్యులు ఎండీ. జిలానీబాషా, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఇంటివద్దకే పథకాలు





తిరుపతి డెస్కు: పుత్తూరు మున్సిపాలిటీలోని అంబేద్కర్ సచివాలయంలో రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా, పిచ్చాటూరు మండలం కీళపూడిలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, పెళ్లకూరు మండలంలోని శిరసునంబేడు గ్రామంలో ఎంపీపీ పోరంరెడ్డి శేఖర్‌రెడ్డి, శ్రీకాళహస్తి మండలంలోని చల్లపాలెం గ్రామ సచివాలయం ఆవరణలో ఎంపీడీవో రఫీ పఠాన్‌ఖాన్ పాల్గొని జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమాల్లో అధికారులు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

సీఎం బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్



ప్రజాశక్తి వెంకటగిరి : ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెంకటగిరి లో నేతన్న నేస్తం మూడో విడత ఖాతాలో డబ్బు జమ చేయుటకు వస్తున్నట్లు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. సీఎం వెల్లి ప్యాడ్ దిగడానిక విశ్వోదయ కళాశాల ఆటస్థలం లో మరియు తిరుపతి రోడ్ లోని రైస్ మిల్ దగ్గర, ఎస్ ఆర్ ఎల్ కళ్యాణ మండపం ప్రక్కన బహిరంగ సభ స్థలాలను పరిశీలించారు. స్థలాలను పరిశీలించిన లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్ చైర్మన్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎస్పీ,మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ, ఆర్డీవో కిరణ్ కుమార్, శాఖ అధికారులు ఉన్నారు.

మార్కెట్లోకి కియా నూతన కారెన్స్ యండ్రైవ్ మోడల్



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): నూతన కార్ల ఉత్పాదక సంస్థ కియా తన కొత్త మోడల్ కారెన్స్ యండ్రైవ్ కారును చెన్నై- బెంగళూరు రహదారిలోని హెూషి ఆటో ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సి. జగన్నాథరెడ్డి ఆవిష్కరించి మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా సి.జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ కియా సంస్థ నుండి విడుదల చేయబడుతున్న మొట్టమొదటి టాక్సీ కారుగా కారెన్స్ ఉంటుందన్నారు. మల్టీ యుటిలిటీ వెహికల్ హంగులతో రూపొందించిన యండ్రైవ్ కారులో 7 సీటర్ కెపాసిటీ కలదన్నారు. జి 1.5 పెట్రోల్ వర్షన్, డి 1.5 డీజిల్ వెర్షన్ వేరియంట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కారు ట్రావెల్స్ రంగంలో వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చెరుకు నిరంజన్, సి.భారతి, సి. హెూషిమా రెడ్డి, సి. ఆశీష్ రెడ్డి, కియా కంపెనీ ఏఎస్ఎం ఎస్.వంశీ, షోరూమ్ జనరల్ మేనేజర్ ఎం. సతీష్ బాబు, షోరూమ్ మేనేజర్ ఇ. సోమనాథ్ లాల్, షోరూం సిబ్బంది పాల్గొన్నారు. ఈ కారు బుకింగ్ కొరకు 8688829739ను సంప్రదించాలని కోరారు.

వైసీపీ ప్రభుత్వంలోనే ప్రతి కుటుంబానికీ పథకాలు



ప్రజాశక్తి-నాయుడుపేట: అర్హతే ప్రామాణికంగా వైసీపీ ప్రభుత్వం ప్రతి పేదవానికి మేలు చేస్తుందని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గురువారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు గజపూల మాలవేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రతిగడపకు వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లను ప్రజలకు అందజేశారు. అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఆయన వెంట నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, నాయుడుపేట ఎంపీపీ కురుకుండ ధనలక్ష్మి, మండల వైసీపీ కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, టిఎంఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్ రెడ్డి, నాయుడుపేట మండల జేసీఎస్ కన్వీనర్ ఒట్టూరు కిషోర్ యాదవ్, పట్టణ జెసిఎస్ కన్వీనర్ చదలవాడ కుమార్, మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, యువసేన అధ్యక్షులు పోట్లపూడి రాజేష్, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, పాలేటి నాగార్జున, వైసీపీ నాయకులు కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున్ రెడ్డి, పాదర్తి హరినాద్‌రెడ్డి, తమ్మిరెడ్డి మధుసూదన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నాగిరెడ్డి కుమార్ రెడ్డి, నాగిరెడ్డి నారాయణరెడ్డి, కలికి ప్రతాప్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి, కుబేరు మణి, డక్కిలి కష్ణయ్య, పేర్నాటి రాహుల్ పాల్గొన్నారు.

In The Court of the Senior Civil Judge of Puttur
O.S.No. 19/2022
Between:
M.Jayanthi and Others ...Plaintiffs
AND:
Me
M.Lakshmipathi and Others ...Defendants

Notice to Defendants 2 & 3

(1) A.Lakshmi (D2)
Wife of A.Ravi Residing at D.No.19- 4-34, S.T.V.Nagar, Tirupati, Tirupathi Urban, Tirupathi District, A.P.

(2) D.Kusuma (D3)
Wife of G.Harikrishna Residing at D.No.19-9-7B/2, Kennedy Nagar, Tiruchanoor Road, Tirupathi Urban, Tirupathi District, A.P.

Please to take Summons that the above case posted for your appearance on 03.08.2023 before the Senior Civil Judge Court, Puttur at 10.30 A.M. Failure to appear on the said day by you No.1 and 2. The matter will be decided on ex-parte.

By Order
K.VELAYUDAM, BA., BL.,
Advocate, Nagari

అంజుయాదవ్ పై చర్యలు తీసుకోవాలి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): జనసేన పార్టీ శ్రీకాళహస్తి ఇన్‌ఛార్జి కోట వినుత, ఆమె భర్త చంద్రబాబులను గృహనిర్బంధం చేయడానికి నిరసిస్తూ జనసేన పార్టీ పిలుపు మేరకు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా శ్రీకాళహస్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజు యాదవ్ జనసేన కార్యదర్శి కొట్టే సాయిపై అమానుషంగా దాడి చేశారని, వెంటనే సిఐ అంజు యాదవ్ పై పోలీసు ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పసుపులేటి హరిప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. గతంలో శ్రీకాళహస్తి పట్టణంలో ఓ మహిళపై రాత్రి సమయంలో ఇలానే అమానుషంగా దాడి చేయడం జరిగిందన్నారు. అంజు యాదవ్ వ్యవహార తీరుపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. వైసీపీ నాయకులు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మలు దహనం చేస్తుంటే పోలీస్ యాక్ట్ 30, 144 సెక్షన్లు అమల్లోకి రావా అని ప్రశ్నించారు. సిఐ అంజుయాదవ్‌పై పోలీసు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే ఆందోళన బాట పడుతామని హెచ్చరించారు.

జనసేన బలోపేతానికి అందరి కృషి



ప్రజాశక్తి-తిరుచానూరు: జనసేన పార్టీ బలోపేతానికి చేసిన కషి ఫలించిందని.. 16 మంది చేరిక నూతన ఉత్సాహానికి నాంది పలికిందని.. తిరుపతి అసెంబ్లీ ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్ అన్నారు. గురువారం తిరుచానూరు సమీపంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో 16 మందిని ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. జనసేన అధినేత పవన్ చేసిన వ్యాఖ్యలకు వాలంటీర్లు మనస్తాపానికి గురై దిష్టిబొమ్మలు దహనం చేస్తున్నారన్న వార్తలు అవాస్తవమన్నారు. వైసీపీ పార్టీ నాయకులతో దిష్టిబొమ్మలు దహనం చేసి వాలంటీర్లపై నెట్టడం దారుణమన్నారు. ఇలాంటి అవాస్తవాలు ప్రజలు నమ్మరని.. వాలంటీర్లు తమ వైపే ఉన్నారన్నారు. తమ పార్టీపై బురద చల్లేందుకు ప్రయత్నిస్తున్న వైసీపీ వ్యూహాలు తిప్పికొట్టేందుకే జనసేనాని వారాహి యాత్ర చేస్తున్నారన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారానికి పవన్ కళ్యాణ్ భయపడరన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి కిరణ్ రాయల్, జనసేన పార్టీ మీడియా ప్రతినిధి సుమన్ కుమార్, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ వనజ, రాష్ట్ర కార్యదర్శి ఆకేపాటి సుభాషిని, దండు ప్రభాకర్, సుకుమార్, శేఖర్‌రెడ్డి, శంకర్, గురు, నాయుడు శ్రీహరి, సుబ్బయ్య, శ్రీరామ్ గోపి, రామ్ గోపి, గురు స్వామి, కిరణ్ కుమార్, సుధీర్, రమేష్, శివ, చిట్టిబాబు, గుణసుందరి తదితరులు పాల్గొన్నారు.

నిత్యజీవితంలో జీవన నైపుణ్యాలు అవసరం



ప్రజాశక్తి-క్యాంపస్: విద్యార్థులలో విషయ పరిజ్ఞానంతో పాటు నిత్యజీవితంలో విజయం సాధించడానికి జీవన, నైపుణ్యాలు అవసరమవుతాయని తిరుపతి ఉప విద్యాశాఖ అధికారి ఆనంద రెడ్డి పేర్కొన్నారు. మ్యాజిక్ బస్ ఫౌండేషన్, రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా పరిధిలోని ఎంపిక చేసిన 50 ఉన్నత పాఠశాలల నుంచి మొత్తం 100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మూడు రోజులపాటు తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
E.A. NO. 36, 37 / 2023
O.E.P. NO. 65 OF 2018, O.S.NO. 12 OF 2018
BETWEEN:
G. Munichandra ......Cliam Petitioner
AND:-
1. V. Suhasini ......Respondent / D.Hr
2. G. Shyamala ......Respondent / J.Dr

NOTICES TO RESPONDENT NO.2/ JUDGEMENT DEBTOR, BY WAY OF PUBLICATION

To
G. Syamala, (R.2) , W/o. G. Kodandarama Naidu,
D.No. 1-58, Aretamma Colony,
Puttur Town and Mandal, Tirupati Dist.
Sir,

Please take notice that, the claim petitioner has filed claim petition and stay the petition in the above EP, against the respondents, before this Hon'ble court. The Respondent No.2/J.Dr is directed to appear on 20-07-2023, in the above claim petition and the stay petition. If you have got any objections you may appear before the above said Court at 10.30A.M. on 20-07-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte.
This is the order of this Hon'ble court.

Sri N. Nadamuni, L.L.M.,
Advocate for Claim Petitioner, Puttur.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE : SRIKALAHASTI
O.S.NO. 312 / 2022
BETWEEN:
Bandarupalli Gowtham (minor) represented by her natural mother and guardian Bandarupalli Pushpa ....Pliantiff
AND:-
Bandarupalli Gurava Reddy and 10 others ......Defendants

To
D-8) Mallam Sujatha.
W/o Late M. Mohan Rami Reddy,
D.No. 4-121, Sri Krishna Nagar,
Muthyala ReddyPalli, Tirupati Rural Mandal,
Tirupati District. A.P.
D-9) Mallam Puneeth
S/o Late M. Mohan Rami Reddy,
D.No. 4-121, Sri Krishna Nagar,
Muthyala ReddyPalli, Tirupati Rural Mandal,
Tirupati District. A.P.
D-10) Mallam Shivashish
S/o Late M. Mohan Rami Reddy,
D.No. 4-121, Sri Krishna Nagar,
Muthyala ReddyPalli, Tirupati Rural Mandal,
Tirupati District. A.P.

NOTICE

Please take notice that the above named palintiff had filed the above Original Suit No. 312/2022 on the file of Principal Junior Civil Judge Court, Srikalahasti for Partition of suit properties as against defendants. As D-8 to D-10 evaded to receive the summons the Hon'ble Court was pleased to order to summons to you Defendant No.8 to Defendant No.10 through paper publication and posted the case for your appearance on 4-8-2023. You are hereby called upon to appear before Principal Junior Civil Judge Court, Srikalahasti on that day at 10.30 a.m and submit your objections either in person or by a duly authorized advocate, failing which the case will be decided in you absence.

E. SATYANARAYANA, B.Sc., B. L., ADVOCATE, SRIKALAHASTI.